మార్పుల సంక్షోభం

- వైసిపిలో అన్ని నియోజకవర్గాల్లో వేరు కుంపట్లు
- బాలినేని జోక్యం లేనందునే సహకరించని శ్రేణులు
- అధిష్టానం ఏకపక్ష నిర్ణయంతో అంతా అయోమయం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లా పార్టీ పగ్గాలు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి అప్పగిస్తున్నట్లు వైసిపి కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే.. ఇప్పుడు జరిగిన ఇన్‌ఛార్జిల మార్పుల వ్యవహారంలో ఆయనకు చెప్పకుండా అధిష్టానం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడంతో పార్టీలోనే పెద్ద చర్చగా మారింది. పార్టీలో సీనియర్ నేతగా ఉన్న బాలినేని చెప్పకుండా తాము కూడా సహకరించలేమని నియోజకవర్గాల్లో కీలక నేతలు అంటున్నారు. అందుకే కొత్తగా నియమితులైన ఇన్‌ఛార్జిలు నియోజకవర్గాలకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. వెళ్లినా అక్కడ ఎవరూ సహకరిస్తారు? ఎవరు ఇబ్బంది పెడతారనే భయం కూడా వెంటాడుతోంది. సమన్వయ లోపం స్పష్టంగా ఉంది. పార్టీలో వర్గపోరు కూడా తీవ్రమవుతోంది. చేపట్టే మార్పులపై ముందుగా కనీసం జిల్లా నేతలతోనూ మంతనాలు జరిపిన దాఖలాల్లేవు. జిల్లాలో ముఖ్యనేతలుగా ఉన్న ఒకరిద్దరినైనా పిలిచి చర్చించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నారు. ఈ మార్పులపై బాలినేని కూడా అంతర్మథనంగా ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. నియోజకవర్గాల్లో అంతర్గత సంక్షోభాలు తెరపైకి వచ్చాయి. ఇప్పటివరకూ పార్టీ కోసం పనిచేసిన వారిని పక్కనపెట్టడంపై భగ్గుమంటున్నారు. ఎన్నికల నాటికి ఇవి కొత్త సవాళ్లుగా మారతాయనే విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి.

గెలుపే లక్ష్యంగా తీసుకున్న ఈ నిర్ణయాలు ఇక్కడ నేతలతో చర్చించకుండా చేయడంపై పార్టీలోనే విస్మయం కనిపిస్తోంది. పైగా మంత్రులు ఇద్దరికీ స్థాన చలనం తప్పలేదు. వాళ్లు కూడా అయిష్టంగానే వస్తున్నారు. వైపాలెం నుంచి గెలిచిన మంత్రి ఆదిమూలపు సురేష్ ఈసారికి సిట్టింగు స్థానంలోనే ఉంచాలని సిఎం జగన్‌కే మొరపెట్టుకున్నారు. సర్వేలు సానుకూలంగా లేవనే సాకుతో ఆయన్ను కొండపికి నెట్టారు. ఇపుడు వైపాలెంలో పార్టీ నేతలు భగ్గుమంటున్నారు. రాజీనామాలకు సిద్ధమయ్యారు. మంత్రి సురేష్ వారిని సర్దుబాటు చేస్తున్నారు. ఆయనకు కొండపి ఇష్టం లేదని సుస్పష్టం. ఇక కొండపిలోనూ ఇప్పటి వరకూ వర్గపోరు ఉంది. కొత్తగా మంత్రి అడుగుపెడితే జరిగే సామాజిక మార్పులు కూడా చర్చలోకి వస్తున్నాయి. నాయకత్వం ఇక్కడ వర్గాలుగా చీలింది. మంత్రి వస్తే అన్నీ సర్దుకుంటాయనే చర్చ ఉన్నా బాలినేని పాత్ర కూడా కీలకంగా మారింది. ఇంకా మంత్రి సురేష్ కొండపిలో అడుగుపెట్టలేదు. సంతనూతలపాడులో ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జునకు గడ్డుపరిస్థితి వచ్చింది. ఆయన వచ్చి జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లిని కలిశారు. మిగతా మండలాల నాయకులకు ఫోన్లు చేసి కలవాలని చెప్పారు. బాలినేని చెప్పకుండా తామేమీ నిర్ణయం తీసుకోలేమని కొందరు మండల నేతలు బహిరంగంగానే చెబుతున్నారు.

బాలినేనిని కలిసి చర్చించాకే సహకారంపై నిర్ణయం ఉంటుందన్నారు. హఠాత్తుగా ఎమ్మెల్యే సుధాకర్‌బాబును పక్కనబెట్టి ఇన్‌ఛార్జిగా మంత్రిని వేయడంపై జీర్ణించుకోలేకపోతున్నారు. బాలినేని పాత్ర ఇక్కడా కీలకంగా మారింది. అద్దంకి విషయానికి వస్తే ఇక్కడా అదే పరిస్థితి. టిటిడి మాజీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి సన్నిహితుడుగా ఉన్న పాణెం హనిమిరెడ్డికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకూ ఇన్‌ఛార్జిగా ఉన్న చైతన్య వర్గం రగిలిపోతోంది. నియోజకవర్గ ముఖ్యనేతలు, కార్యకర్తతో సమావేశమైన సీనియర్ నేత గరటయ్య, శాప్‌ఛైర్మన్ బాచిన చైతన్యలు భవిష్యత్ వ్యూహంపై దృష్టి సారించారు. కొంతకాలం వేచిచూద్దామనే ధోరణిలో ఉన్నారు. కొత్త అభ్యర్థిని తేవడంపై పార్టీ క్యాడర్ అసంతృప్తిగా ఉంది. అయితే ఇక్కడ మార్పు ఏ పరిణామానికి దారితీస్తుందో చూడాలి. ఇదిలా ఉండగా ఇన్‌ఛార్జిగా నియమితులైన హనిమిరెడ్డి పార్టీ అగ్రనేత వైవి.సుబ్బారెడ్డితో నియోజకవర్గంలోకి అడుగుపెట్టేందుకు సన్నాహాల్లో ఉన్నారు. సోమవారం నాడు ఆయన అద్దంకికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంకా కొన్ని మార్పులు, చేర్పులపై చర్చ సాగుతోంది. మార్కాపురం, దర్శి, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. దర్శిలో మాత్రం బూచేపల్లికి దాదాపుగా ఖరారైనట్లేనని పార్టీ వర్గాల్లో స్పష్టత ఉంది. అక్కడ సిట్టింగు ఎమ్మెల్యేకు ఎక్కడ ప్రాధాన్యత ఇవ్వాలనే దానిపై తర్జనభర్జన సాగుతోంది. గిద్దలూరు, కనిగిరి, కూడా కీలకంగా ఉన్నాయి. ఇక్కడ వైసిపికి బలమైన సామాజికవర్గ నేతలు గట్టిగా అభ్యర్థులను మార్చాలని పట్టుపడుతున్నాయి. ఈ రెండు నియోజకవర్గాల్లో గతంలో సామాజిక ప్రాధాన్యతల్లోనే వాళ్లకు టిక్కెట్లు ఇచ్చారు. ఇప్పుడు ఆ ప్రాధాన్యం అలాగే ఉంటుందా? లేక మార్పులు జరుగుతాయా? అనేదీ చూడాలి. గిద్దలూరులో టిక్కెట్టు కోసం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కూడా దృష్టి సారించారు. మార్పు అనివార్యమైతే తనకు అవకాశం కల్పించాలని ఆయన పార్టీ నేతలను కోరుతున్నారు. వైపాలెంలోనూ బలమైన సామాజికవర్గం తిరుగుబాటు వల్లనే మంత్రిని కొండపికి మార్చారనే చర్చ నడుస్తోంది. ఇక్కడ అభ్యర్థిపై సుస్పష్టతకు రాలేకపోతున్నారు. అభ్యర్థుల ఎంపిక, మార్పులలో తన పాత్ర లేనందున మాజీ మంత్రి బాలినేని కూడా అధిష్టానంపై అసంతృప్తిగానే ఉన్నారు. దీంతో ఆయనపైనా రాజకీయంగా పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. గిద్దలూరులో పోటీచేయాలని అక్కడ బలమైన సామాజికవర్గ నేతలు బాలినేనిని అడుగుతున్నారు. ఇది కూడా చర్చలోకి వచ్చింది. జిల్లా నేతలతో చర్చించకుండా ఏకపక్షంగా అధిష్టానం తీసుకున్న మార్పుల వ్యవహారం ప్రస్తుతం పార్టీలో అంతర్గత సంక్షోభానికే దారితీసింది.

అంతర్జాతీయ స్థాయి నైపుణ్యంతో వైద్యం

జాతీయ సదస్సులో గీతం అధ్యక్షుడు శ్రీభరత్

ప్రజాశక్తి- మధురవాడ

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి అవసరమైన అంతర్జాతీయ నైపుణ్యాలను భారతీయ వైద్యులు సాధించాలని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పిలుపునిచ్చారు. శుక్రవారం సొసైటీ ఫర్ హెల్త్‌కేర్ సిమ్యులేషన్ ఆధ్వర్యంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) వైద్య కళాశాల, జిఎస్ఎల్ వైద్య కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐదవ జాతీయ సిమ్యులేషన్ సమావేశాలను ప్రారంభించారు. విజయవంతంగా శస్త్రచికిత్సలను నిర్వహించడానికి మెడికల్ సిమ్యులేషన్ పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వైద్యులు దీని పై పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. గీతం వైద్య కళాశాల, ఆసుపత్రి ద్వారా నూతన వైద్య విధానాలపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. సమావేశాలకు దేశం నలుమూల నుంచి 140 మందికి పైగా వైద్యులు హాజరయ్యారు. సొసైటీ ఫర్ హెల్త్ కేర్ సిమ్యులేషన్ జాతీయ అధ్యక్షుడు, సర్జికల్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎన్.శ్రీరామచంద్రమూర్తి, జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ బి.గీతాంజలి, జిఎస్ఎల్ వైద్య కళాశాల ఛైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ గన్ని సందీప్, జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, డాక్టర్ ఆర్.రమణరావు ఎల్గొన్నారు. సమావేశాలలో మెడికల్ సిమ్యులేషన్ నిపుణులు డాక్టర్ మహలక్ష్మి, డాక్టర్ రితేజ్, డాక్టర్ ఎమ్.ఆనంద, డాక్టర్ గరిమెళ్ల వీరభద్రం హాజరై వైద్యులకు దిశ నిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా వైద్యులకు స్థానిక మెడ్‌టెక్ జోన్‌లో వర్క్‌షాప్‌లను నిర్వహించనున్నారు.

యావజ్జీవ కారాగార శిక్ష

అనంతపురం క్రైం : ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ అనంతపురం స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి రాజ్యలక్ష్మి తీర్పు వెలువరించారు. వివరాల్లోకి వెళ్తే.. గుమ్మగట్ట మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఆరేళ్ల చిన్నారిపై గాజుల ప్రభాకర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై గుమ్మఘట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అప్పటి కళ్యాణదుర్గం డీఎస్పీ ఎం వెంకటరమణ దర్యాప్తు చేపట్టి సాక్షులను విచారించి అనంతపురం పోక్సో కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసులో అనంతపురం స్పెషల్ పోక్సో కోర్టు వారు అన్ని కోణాల్లో సమగ్ర విచారించి ప్రభాకర్ నేరం చేసినట్టు నిరూపితం కావడంతో కారాగార శిక్ష విధించడంతోపాటు రూ. ఐదు వేల జరిమాన, రూ. మూడు లక్షల పరిహారం విధిస్తూ తీర్పు వెల్లడించారు.

ఆ తండ్రికి ఎంత కష్టమొచ్చిందో..

- ముగ్గురు పిల్లలకు క్రిమిసంహారక మందు తాపి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-రాయదుర్గం

ఆ తండ్రికి ఎంత కష్టమొచ్చిందో ముక్కుపచ్చలారని ముగ్గురు కూతుళ్లకు కూల్‌డ్రింక్‌లో క్రిమిసంహారక మందు కలిపి తాగించి తాను తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం రాయదుర్గం పట్టణ శివారులోని సిద్దులకొండ సమీపంలో చోటుచేసుకుంది. ఆ నలుగురూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా చిన్నకుమార్తె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

శెట్టూరు మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన గంగాధర్‌కు గుమ్మఘట్ట మండలం పూలకుంట గ్రామానికి చెందిన గీతమ్మతో తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిగింది. అతడు బేల్దారిగా, భార్య కూలి పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకునేవారు. వీరికి గంగోత్రి(8), కావేరి(6), వైష్ణవి(3) సంతానం. కావేరి పూలకుంటలో అవ్వ వద్ద ఉంటూ 1వ తరగతి చదువుతున్నారు.

గంగాధర్ మధ్యాహ్నం పనికి వెళ్లిన భార్య వద్దకు వెళ్లి వైష్ణవిని, గొల్లపల్లి పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న గంగోత్రిని, పూలకుంట పాఠశాలలో ఉన్న కావేరిని ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని రాయదుర్గం చేరుకున్నారు. తర్వాత సిద్దులకొండ వద్దకు వెళ్లి క్రిమిసంహారక మందు కలిపిన కూల్ డ్రింక్స్‌ని వారి చేత తాగించి తానూ తాగారు. పాఠశాల నుంచి మనవరాలు ఇంటికి రాకపోవడంతో గంగాధర్ అత్త గీతమ్మకు ఫోన్ చేసి ఆరా తీశారు. దీంతో భార్య గంగాధర్‌కు ఫోన్ చేయగా సిద్దులకొండ వద్ద ఉన్నట్లు తెలపడంతో వారు అక్కడికి చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న నలుగురినీ రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అనంతపురం తరలించారు. చిన్న కుమార్తె వైష్ణవి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

జాతీయస్థాయి క్రీడలకు గిరిజన విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

67వ రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పాఠశాల క్రీడలు అండర్- 14 విభాగంలో బాలురు, బాలికల రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన గిరిజన విద్యార్థి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. మండలంలోని కొత్తగూడ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న మండంగి శేఖర్ జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక పట్ల మండలాధికారులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

రైతుభేరికి అడ్డంకులు

బిసివై పార్టీ అధ్యక్షులు రామచంద్రయాదవ్ ఇల్లు దిగ్బంధం

ప్రజాశక్తి - పుంగనూరు

'పుంగనూరులో నియంత పాలన సాగుతోందని, పెద్దిరెడ్డి రాజ్యాంగం నడుస్తోందని, పాల రైతుల కడుపు కొడుతున్నారు' అని భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్ర యాదవ్ మండిపడ్డారు. సదుం మండల కేంద్రంలో చేపట్టిన రైతుభేరి కార్యక్రమం జరగనీకుండా శుక్ర వారం రామచంద్రయాదవ్ ఇంటిని పోలీసులు దిగ్బ ంధించారు. ఎల్‌ఐసి కాలనీకి వెళ్లే రహదారులన్నీ పోలీసులు మూసివేశారు. ఆ వీధిలోకి ఎవరు వెళ్లా లన్నా అడ్రస్సు ప్రూఫ్ చూపించాలని నిర్బంధం విధించారు. రామచంద్రయాదవ్ సతీమణి శుక్రవారం గుడికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా వాహనాన్ని లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. కొంతసేపు వాగ్వివా దం తరువాత వాహనాన్ని లోనికి అనుమతించడం గమనార్హం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుభేరి కార్యక్రమానికి సిద్ధమై బయలుదేరుతుండగా ఒకటిన్నర గంట ముందు సభకు అనుమతి లేవంటూ నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజ సమన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రభుత్వ వ్యవస్థలన్నీ మంత్రి కోసమే ఉన్నాయని, పేద ప్రజల కోసం పనిచేయడం లేదని ఆరోపించారు.

యథేచ్ఛగా మట్టి తవ్వకాలు

- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- తాత్కాలిక పర్మిట్ల పేరిట కూపన్లు
- తహశీల్దార్ కార్యాలయానికి ముడుపులు!

ప్రజాశక్తి-బాడంగి

పైసలిస్తే చాలు నిబంధనలు అతిక్రమించి మరీ మట్టి తవ్వుకునేందుకు పచ్చ జెండా ఊపేస్తున్నాడో అధికారి. ఆయన అండతో రాయల్టీ చెల్లించకుండా, సీనరేజీ కట్టకుండా ఎర్ర మట్టిని తవ్వేసుకుంటూ అక్రమార్కులు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. సదరు అధికారి రియల్టర్లకు కొమ్ముకాస్తూ ప్రభుత్వానికి చేరాల్సిన ఆదాయాన్ని సైతం దారి మళ్లించి తన జేబు నింపుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ విషయాన్ని ఆ శాఖ సిబ్బంది బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

బాడంగి మండల కేంద్రంలో గ్రావెల్ దందా అడ్డగోలుగా సాగుతోంది. తహశీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న చెరువు నుంచి నిత్యం ట్రిప్పర్లతో వందల లోడ్ల గ్రావెల్ తరలిపోతోంది. జెసిబితో తవ్వి ట్రిప్పర్లు, ట్రాక్టర్లతో రాత్రి పగలూ తేడా లేకుండా గ్రావెల్ తరలిస్తున్నారు. ప్రయివేటు లేఅవుట్లతోపాటు పలు గ్రామాలకు అమ్మేసుకుంటూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో ట్రిప్పర్ మట్టిని రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు విక్రయిస్తున్నారు. ట్రాక్టర్ మట్టి రూ.1200కు అమ్ముతున్నారు. బాడంగి మండల కేంద్రానికి సమీపంలో ఓ వ్యక్తికి తాత్కాలిక పర్మిట్ల పేరిట అక్రమ మట్టి తవ్వకాలకు రెవెన్యూ అధికారే అనుమతి ఇచ్చారని సమాచారం.

సిపిఎం పరిశీలనతో కదలిక

బాడంగి మండల కేంద్రం సమీపంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలను సిపిఎం నాయకులు పరిశీలించారు. అనుమతులున్నాయా? లేవా? అని జెసిబి డ్రైవర్‌ను ప్రశ్నించగా లేవని సమాధానమిచ్చాడు. సిపిఎం నాయకులు సమాచారాన్ని మీడియా దృష్టికి తీసుకెళ్లడంతో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు సాగిస్తున్న వ్యక్తి ఆగమేఘాలపై అక్కడికి చేరుకున్నాడు. వెంటనే రామభద్రపురం నుంచి రాయల్టీ పసూలు చేస్తున్న ప్రయివేటు సంస్థ ప్రతినిధి అక్కడికి వచ్చారు. గ్రావెల్ తరలిస్తున్న ట్రిప్పర్లకు కూపన్లు పంపిణీ చేయడం ప్రారంభించారు.

అనుమతులపై సిపిఎం నాయకులు ప్రశ్నించగా, దురుసుగా సమాచారమిచ్చారు. అక్రమంగా మట్టి తవ్వి, తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు సురేష్ ఉన్నతాధికారులను కోరారు. రాయల్టీ ఛార్జీల పేరుతో అడ్డగోలుగా వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా సాగు పద్ధతులు

- ఎన్‌జిఆర్ఐయు వైస్ ఛాన్సలర్ శారద జయలక్ష్మి

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

మార్కెట్ డిమాండ్, రైతుల అవసరాలకు అనుగుణంగా నూతన వ్యవసాయ పద్ధతులను రూపొందించాలని ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఎఎన్‌జిఆర్ఎయు) వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి అన్నారు. శ్రీకాకుళం మండలం నైర వ్యవసాయ కళాశాలలో 'ఆహార భద్రత, సుస్థిర గ్రామీణ జీవనోపాధికి వ్యవసాయ ఆవిష్కరణలు' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సదస్సు తొలిరోజు శుక్రవారం ఆమె ప్రారంభోపన్యాసం చేశారు. వాతావరణంలో మార్పులు, చీడపీడల యాజమాన్యం, నిర్దిష్ట వ్యవసాయం అంశాలతో పాటు కోవిడ్ అనంతర పరిణామాలను దృష్టిలో పెట్టుకుని రైతుల లాభార్జన దిశగా పయనించే విధానాలను తయారు చేయాలని సూచించారు. కటక్‌లోని ఎన్‌ఆర్‌ఆర్‌ఐ డైరెక్టర్ డాక్టర్ ఎ.కె నాయక్ 'సుస్థిర వ్యవసాయానికి కర్బన రహిత వరి సాగు' అంశంపై అవగాహన కల్పించారు. బెంగుళూరుకు చెందిన జికెవికె ఆచార్యులు డాక్టర్ ఎం. ఎస్ శేషసాయి 'వరి ఉత్పాదకతను పెంచేందుకు అనువైన వృక్షశాస్త్ర బ్రీడింగ్ వ్యూహాలు'పై అవగాహన కల్పించారు. న్యూఢిల్లీలోని ఐఎఆర్ఐ ప్రాజెక్టు డైరెక్టర్ పి.ఎస్ బ్రహ్మానంద్ 'ఆహార భద్రతకు వినూత్న పర్యావరణ అనుకూలమైన నీటి యాజమాన్యంలో సాంకేతిక పద్ధతులపై ప్రసంగించారు ఎఎన్‌జిఆర్ఎయు బోర్డు ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.వి ఉమామహేష్ సదస్సు ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా 17 రాష్ట్రాలకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు రాసిన అంశాలతో కూడిన సావనీర్‌ను వక్తలు ఆవిష్కరించారు. నైర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డి.శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నైర కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.సునంద, జి.ఎస్ రాయ్, కె.హేమలతతో పాటు పలువురు శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా పాల్గొనగా, కొంతమంది ఆన్‌లైన్‌లో భాగస్వామ్యమయ్యారు.

మణిపూర్ అల్లర్లలో మరణించిన 19మందికి సామూహిక ఖననం

గువహటి : మణిపూర్ జాతుల ఘర్షణల్లో మరణించిన 19మంది కుకి-జో బాధితులను సామూహికంగా ఖననం చేశారు. కాంగ్‌పోక్పి జిల్లాల్లో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో బాధితుల కుటుంబ సభ్యులు వందల సంఖ్యలో పాల్గొన్నారు. గిరిజన ఐక్యతా కమిటీ ఈ సామూహిక ఖనన కార్యక్రమం నిర్వహించింది. మేలో ఘర్షణల్లో మరణించిన 60 మందిలో 19మంది మృతదేహాలను ఇంఫాల్‌లోని రెండు మార్చురీల నుండి తీసుకురాగా, మిగిలిన 41 మృతదేహాలను చురాచంద్‌పూర్ జిల్లాకు తరలించనున్నారు. వచ్చేవారం అంతిమ వీడ్కోలు నిర్వహించనున్నారు. ఈ ఘర్షణల్లో మరణించిన వారి అంత్యక్రియలను గౌరవంగా, మర్యాదగా పూర్తి చేయాల్సిందిగా సుప్రీం కోర్టు మణిపూర్ ప్రభుత్వాన్ని ఆదేశించిన సంగతి తెలిసిందే.

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

(గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడింది) (నిడో) నమోదిత కార్యాలయం: టవర్ 3, 5వ అంతస్తు, వింగ్ 'ఏ', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కీరోల్ రోడ్డు, కుర్లా (పశ్చిమం), ముంబై-400 070. రీజినల్ కార్యాలయం:- 3వ మరియు 4వ అంతస్తు, శ్రీ ప్రకాశ సాయి టవర్స్, ప్లాట్ నం.68, మున్సిపల్ నం.8-2-248, నాగార్జున హిల్స్, రోడ్డు నం.1, బంజారా హిల్స్, పంజాగుట్ట వద్ద, హైదరాబాద్ 500082

SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా దిగువ రుణగ్రహీత/లు నిడో నుండి వారి ద్వారా పొందిన రుణ సౌకర్యం యొక్క అసలు మరియు వడ్డీ తిరిగిచెల్లించటలో విఫలం చెందినారు మరియు రుణాలను నాన్-పర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించడమైనది. వారిచే కంపెనీకి తెలిసిన చిరునామాలకు సెక్షన్ 13(2) ఆఫ్ సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI చట్టం) క్రింద వారికి డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. ఆ డిమాండ్ నోటీసును అడనంగా, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా సదరు తెలియజేయబడుతుంది.
సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలు, సెక్యురిటీలు, మిగిలిన బకాయిలు, పంపిన డిమాండ్ నోటీసు వివరాలు మరియు ఆర్కర్డ క్రింద దావాసేసిన మొత్తం దిగువన ఇవ్వబడినాయి:

2. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారుని పేరు, చిరునామా మరియు లోను మొత్తం: చింత వెంకట సుబ్బారావు (రుణగ్రహీత) చింత తిరుపతమ్మ (సహ రుణగ్రహీత), దో.నం.61-22-2/ఏ, గులాటి రోడ్డు, రామలింగేశ్వర నగర్, విజయవాడ అర్బన్, కృష్ణలంక, కృష్ణాజిల్లా, విజయవాడ-520013. LAN.NO.: LVIJSTH0000008679 లోను అగ్రిమెంట్ తేదీ: 27/02/2015 లోను మొత్తం: రూ.20,00,000/- (ఇరవై లక్షల రూపాయలు మాత్రమే) ఎన్‌పిఏ తేదీ: 4-11-2023 డిమాండ్ నోటీసు తేదీ: 21-11-2023 మొత్తం బకాయిలు: రూ.15,78,508.20/- (పదిహేను లక్షల డెబై ఎనిమిది వేల ఐదు వందల ఎనిమిది రూపాయల ఇరవై పైసలు మాత్రమే) 21.11.2023 డిమాండ్ నోటీసు తేది నుండి తదుపరి వడ్డీతో.	
సెక్యూర్డ్ అస్సెట్ వివరాలు: విజయవాడ-520013, పటమట, రామలింగేశ్వర నగర్, స్థానాల రోడ్డు, అంజనేయ స్వామి గుడి వీధి, విమానం భవనం వద్ద, కొత్త మూల్యాంకనం నం.257000, మూల్యాంకనం నం.37030ఏ లో మొత్తం ఆ భాగం మరియు పార్కింగ్ బేరింగ్ దో.నం.22/2-13 పొత, ఆర్.ఎస్.నం.54/1, 55/8, తో సైట్ విస్తీర్ణం 150-0 చ.గ.లు. 125-42తో సమానం. హద్దులు : ఉత్తరం : పొసేజ్, దక్షిణం : సుందర వన బోబేశ్వరరావు ఆస్తి, తూర్పు : 21 అ.లు. వెడల్పు రోడ్డు, పడమర : 2 అ.లు. వెడల్పు పొసేజ్.	
3. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారుని పేరు, చిరునామా మరియు లోను మొత్తం: గంజికుంట కోదండ రామాంజనేయులు (రుణగ్రహీత) గంజికుంట శ్రీనివాసరావు (సహ రుణగ్రహీత), 3 141 బిసి కాలనీ, దొడ్డేశ్వరమ్మ గుడి వద్ద అల్లూరివారిపాలెం ఇమ్మురు గుంటూరు-522601. LAN.NO.: LVIJSBB0000094543లోను అగ్రిమెంట్ తేదీ: 27/10/2022 లోను మొత్తం: రూ.35,00,000/- (ముప్పై ఐదు లక్షల రూపాయలు మాత్రమే) ఎన్‌పిఏ తేదీ: 4-11-2023 డిమాండ్ నోటీసు తేదీ: 21-11-2023 మొత్తం బకాయిలు: రూ.36,51,156.19/- (ముప్పై ఆరు లక్షల యాభై ఒక్క వేల ఒక వంద యాభై ఆరు రూపాయల పంతొమ్మిది పైసలు మాత్రమే) 21.11.2023 డిమాండ్ నోటీసు తేది నుండి తదుపరి వడ్డీతో.	
సెక్యూర్డ్ అస్సెట్ వివరాలు: గుంటూరు-522501, తాడేపల్లి మండలం, గుండిమేడ గ్రామ పంచాయతీ మొత్తం ఆ భాగం మరియు పార్కింగ్ జీఆర్ ఎన్‌ప్లస్ 1వ అంతస్తు బేరింగ్ ఫ్లాట్ నం.201 దో.నం.254 హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : మెట్లు, లిఫ్ట్ మరియు కామన్ కారిడార్.	

మీరు పై రుణగ్రహీత/లు ఈ నోటీసు 60 రోజులలోపల పైన పూర్తిగా పేర్కొన్న మిగిలిన బకాయిలు తిరిగిచెల్లించుటకు విలువవదగినటువంటి విభజించబడిన పైన పేర్కొన్న సెక్యురిటీలు అమలుచేయుటకు SARFAESI చట్టం క్రింద దిగువసంతకందారుడు చర్యలు తీసుకోనబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం దయచేసి గమనించవలసింది ఏమనగా మమ్మల్ని సంప్రదించకుండా పైన సూచించిన సెక్యురిటీలు వేలం, లీజు లేదా వేరే ఇతరత్రములుగా బదిలీచేయుట నుండి నిర్బంధించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తేది: 16.12.2023

సం/-
అధీకృత అధికారి, నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు
(గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడినది)

AXIS BANK LIMITED

రిజిల్ లిండింగ్ & పేమెంట్ గ్రూప్ (రోకల్ ఆఫీసు/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ-520002.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాస్పేస్, ఎస్‌పిసి-1, టిటిసి ఇండస్ట్రియల్ ఏరియా, ముగలేసన్ రోడ్, ఎయిరోలి, నవీ ముంబయి-400 708. రిజిస్టర్డు ఆఫీసు: "త్రిశూల్", 3వ అంతస్తు, సామ్రకేశ్వర్ వెంపర్ లా గార్డెన్, ఎల్ల